మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి




## పివికి భారత రత్న ఇవ్వడం దేశానికి గర్వకారణం

### - బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డి.కె.అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని బహుబాష కోవిదులు పివినర్సింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించడం దేశానికి గర్వకారణం అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ అన్నారు. ఇందుకు ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడుతూ పి.వికి అవార్డు ఇవ్వడం తెలంగాణ జాతికి గర్వకారణం అన్నారు. ఆయన హయాంలో భారతదేశ ఆర్థిక పరిస్థితి సంక్షోబం నుండి గట్టెంక్కిందన్నారు. సమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి నాయకులు, సత్యం, పాండురంగారెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల జీవనోపాదులకు కృషి చేయండి

### - కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి జన్ మన్ యోజన ద్వారా జిల్లాలోని చెంచు ప్రజల మెరుగైన జివనోపాదులను కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో, అటవీ, గిరిజన, పంచాయితీ రాజ్, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖల అదికారులతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకంలో భాగంగా చెంచులు నివసించే ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం, సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు ,%ు% అవసరమైన చెంచు గుడాలకు అంగన్వాడి సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు, ఇల్లు లేని చెంచులను గుర్తించి ఇల్ల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. చెంచు గూడెం లలోని చెంచులకు ఆధార్ కార్డు లేనివారిని గుర్తించి వారికి తక్షణమే ఆధార్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఇప్పించాలని, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలను తెరిపించాలని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలకు వారికి వర్తించేలా చేయాలని ఆయన ఆదేశించారు. చెంచు ప్రజల మెరుగైన సదుపాయాల కల్పనకు కావలసిన ప్రణాళికలను ఈనెల 15వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి,డిఆర్డిఓ పిడి నర్సింగరావు, డిపిఓ కృష్ణ, ఐటీడీఏ ప్రాజెక్టు మేనేజర్ జాఫర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**నారాయణపేట మేజర్ న్యూస్.** రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు రానున్న పార్లమెంటు ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్ లో నిర్వహిస్తున్న ఈవియం వివి ప్యాడ్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.డి.ఓ. రాంచందర్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఏసీబికి పట్టుబడ్డ మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏఈగా పనిచేస్తున్న పృథ్వీ శనివారం రూ.50000 లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు. పట్టణంలోని తెలంగాణ కాలనీ, పాల్సాబ్‌గుట్ట వార్డులలో గతంలో రూ.11 లక్షల విలువైన పనులు చేసిన కాంట్రాక్టర్ యాదయ్యకు రావలసిన బిల్లుల విషయంలో ఏఈ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. బిల్లులకు సంబంధించి ఎంబి రికార్డులు చేయాలంటే 70 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ వినతిపై 50 వేలకు తగ్గారు. ఈ విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ ఏసిబి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏసిబి డిఎస్‌పి కృష్ణగౌడ్ ఆదేశాల మేరకు అధికారులు శనివారం మెట్టుగడ్డ ప్రాంతంలో కాంట్రాక్టర్ యాదయ్య నుండి రూ.50వేలు లంచం డబ్బులు తీసుకుంటూ ఉండగా ఏఈ పృథ్విని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఏఈ ఫైళ్లను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఏఈ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మున్సిపల్ ఏఈని అధికారులు పట్టుకున్నారని సమాచారం తెలుసుకున్న కార్యాలయం అధికార సిబ్బంది భయాదోళనకు లోనాయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం అడిగితే ఇవ్వద్దని, ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు

# ప్రణాళిక తయారు చేసుకోవాలి

### - కలెక్టర్ బి.ఎం సంతోష్




**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాదికారులు, ఉపాద్యాయులు, ప్రత్యేక అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశం హాలు నందు పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ , పర్యవేక్షణ, తదితర అంశాలపై డిఈఓలు, ఎంఈఓ లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నెలరోజులకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తక్కువ ఉత్తీర్ణత ఉన్న పాటశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , స్పెషల్ అధికారులను నియమిస్తునట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఏమాత్రం హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం, స్కూల్ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని స్లిప్ టెస్టులు పెట్టారు, స్లిప్ టెస్టులు మొదలు పెట్టారా లేదా అని. హాజరు శాతం 50% కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారూ వివరాలు ఇవ్వాలన్నారు, ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వివరాలు తెలుసుకొని వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిజల్టు తక్కువ ఉన్న స్కూల్స్ పై ప్రత్యేక శ్రద పెట్టాలని, విద్యార్థులకు అర్థమైయ్యే విదంగా విద్యానందించాలని సూచించారు. ముక్యంగా ఘట్టు, కె టి దొడ్డి మండలాల పై స్పెషల్ పోకస్ పెట్టాలని ,ఉపాధ్యాయుల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని, టీచర్లు ఉంటేనేవిద్యార్థులు ఉత్తీర్ణత లక్ష్యం వైపు ఉంటుందన్నారు. ఈ సంవత్సరం వందకు వంద శాతం ఫలితాలు జిల్లాకు రావాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, చీర్ల శ్రీనివాసులు, డి.ఈ.ఓ ఇంచార్జ్ ఇందిర, మండల విద్యాదికారులు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా స్పెషల్ అధికారులు పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇడిఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డిపిఓ శ్యాం సుందర్, నాగేంద్రం, ముసాయిదా బేగం, ఎస్తేర్ రాణి, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సివిఆర్ భవన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ చిట్టెం వెంకటేశ్వరరెడ్డి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి విశ్వ విజిత్ రెడ్డి అధర్యంలో మహా శివపూజ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు

## ఉజ్వల యోజన పథకం కింద ఉచిత సిలిండర్ పంపిణీ



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో నాల్గవ వార్డ్ కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వారి కుమారుడు చీరాల రామ్ మాధవ్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల యోజన పథకం ద్వారా భారతదేశ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా లబ్ధిదారులు ఈసరి రేణమ్మ, ఈసరి జయ్యమ్మలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రామ్ మాధవ్ మాట్లాడుతూ ... మన భారత ప్రధాని అట్టడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ చేరే విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉజ్వల యోజన సిలిండర్ ను బీసీ, ఎస్టీ,ఎస్సీ,మైనార్టీ లు బీదరికంలో ఉండి తమ ఇంటికి ఎలాంటి సిలిండర్ కలెక్షన్ లేని వాళ్ళు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని చీరాల రామ్ మాధవ్ అన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతికి ప్రభుత్వ గుర్తింపు

### - ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు ప్రకటనపై హర్షం

### - సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ విస్లావత్ శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** తెలంగాణా బంజారాలు ఆరాధ్య దైవంగా పూజించుకునే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించిందని ఇది గిరిజనులకు ఎంతో సంతోషకరమైన విషయమని సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ రాజాపూర్ మండల చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగారెడ్డిగూడ ఎంపీటీసీ సునీత శ్రీనివాస్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం సూర్య దినపత్రికతో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని వర్గాలవారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ట్యాంక్ బండ్ పై సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో పాటు వచ్చే జయంతి నాటికి రాజధాని హైదరాబాద్‌లో మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామనే హామీ కూడా ప్రభుత్వ పెద్దల పరిశీలనలో ఉందని శ్రీనివాస్ నాయక్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలన్న ఆశయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నెరవేరిందని అన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై గిరిజనులు ఆసక్తిగా వేచి చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గిరిజనులకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సేవలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గిరిజనుల తరఫున విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోర్టు కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్:** ఆయా పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయి కోర్టు లలో ట్రయల్స్ నడుస్తున్న కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యత తో పని చేస్తూ ఆయా కోర్టు ల పబ్లిక్ ప్రాసిక్యూటర్, అధనపు పబ్లిక్ ప్రాసక్యూటర్ లతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్,ఐపీస్ ఆదేశించారు. ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ఈ రోజు జిల్లా ఎస్పీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు లైసనింగ్ అధికారులతో, కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ ఆయా కేసులలో సాక్షులను ఇన్ టైం లో బ్రీఫింగ్ చేసి కోర్టు లో ప్రొడ్యూస్ చేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని అందుకు ఆయా కోర్టు ల పబ్లిక్ ప్రాసిక్యూటర్, అధనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతో సమన్వయం చేసుకుంటూ కోర్టు డ్యూటీ అధికారులు ముందుకెళ్లలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ప్రాపర్టీ రిజిస్టర్ మెయింటైన్ చేయలని, ప్రాపర్టీ నీ సీజ్ చేసే క్రమం లో షోప్ నీ అనుసరించాలని అన్నారు. సమ్మన్స్ మరియు వారెంట్ లు జారీ చేసినప్పుడు ఇన్ టైం లో రిపోర్ట్ ను మేజిస్ట్రేట్‌కి పంపాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసులపురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు.ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి, ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్ట్ పిపి వినోద చారి , అధనపు జిల్లా సెషన్స్ కోర్ట్ పిపి త్రిపాఠి, ప్రిన్సిపల్ అసిస్టంట్ సెషన్స్ కోర్టు అదనపు పీపి లక్ష్మణ స్వామి, అదనపు అసిస్టంట్ సెషన్స్ కోర్టు అదనపు పీపి యుగెందర్, కోర్టు లైసన్ అదికారులు ఎస్సై లు రమా దేవి, రషీద్, ఏ.ఎస్సై నర్సింహులు, కోర్టు డ్యూటీ అధికారులు, డిసిఆర్బి ఎస్ఐ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## వాస్తవిక బడ్జెట్: జడ్పీ చైర్మన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని భారీ అంచనాలకు అస్కారం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని తక్కువ అంచనా.. ఎక్కువ కార్యసాధన (అండర్ ప్రామిస్.. ఓవర్ పర్ఫార్మెన్స్) అన్న సూత్రంతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోడంపై దృష్టి పెట్టామని, అందుకే డాంభికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించామని మూసపద్ధతిలో కాకుండా సరికొత్త విధానంలో మాత్రమే అభివృద్ధి సాధించగలమని భావించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రూపుదిద్దుకుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు బాసటగా నిలిచినప్పుడే ప్రజా రంజక పాలన అనిపించుకుంటుందని, అందుకే విద్య, వైద్యం, వ్యవసాయ, సాగునీటి రంగాల అభ్యున్నతి, సంక్షేమాభివృద్ధిని సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీ ల పథకాల అమలు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన జీవితాన్ని అందించాలనే తపన ఈ బడ్జెట్ లో కళ్లకు కడుతోందని అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ లోపభూయిష్టంగా ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని , బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రాష్ట్ర పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో నెట్టినట్లైందని అన్నారు.

## పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు - స్పెషల్ ఆఫీసర్ తంబి రాణి





**ఉప్పునుంతల మేజర్ న్యూస్** : గ్రామాల్లో పారిశుధ్యం పాటించడం వలన వ్యాధులు దరి చేరవని ఎమ్మార్వో తంబి రాణి తెలిపారు మండల పరిధిలోని మరిపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని నెలకొన్న వివిధ సమస్యలపై ఆరా తీశారు అనంతరం గ్రామంలోని అన్ని వీధుల్లో ప్రజలు నాయకులతో కలిసి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా గ్రామంలోని నర్సరీని పరిశీలించారు హరితహారం కింద నాటిన మొక్కలను కాపాడుకోవాలని సూచనలు చేశారు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ సిబ్బంది ఆమెను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు మనోహర్ రావు వర్ధం వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ బాల్ లక్ష్మయ్య గ్రామ యూత్ అధ్యక్షులు మద్దెలబండ అశోక్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్యదైవం, దార్శనికుడు, యుగ పురుషుడు సంత్ సేవాలాల్ బంజారా జాతి అభ్యున్నతి కోసం వారి జీవితాన్నే త్యాగం చేశారని అడువుల వెంట వేట ద్వారా సంచార జీవనం కొనసాగిస్తున్న గిరిజన జాతికి తాండాల పేరిట స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసి, వేటకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయాన్ని జీవన విధానంగా నెలకొల్పారు, ప్రకృతిని ప్రేమించాలని ఆరాధించాలని జాతిని జాగృతం చేశారు, వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న బంజారా బిడ్డలకు ప్రకృతి నుంచి ఏర్పడ్డ వన మూలికల ద్వారా నాటు వైద్యాన్ని నేర్పించి వందల మంది ప్రాణాలు కాపాడిన దైవం సంత్ సేవాలల్ జయంతి సందర్భంగా వారి విశిష్టతను సమాజానికి తెలిసే విధంగా వారి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, ఆ రోజును ప్రభుత్వం సేలవుగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తరుపున అచ్చంపేట పట్టణంలోని ఆర్డీవో గోపీరామ్ ను కలిసి వినతీ పత్రం అందజేయటం జరిగింది కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్, బిజెపి జిల్లా కార్యదర్శి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీను నాయక్, బిజెవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చందులాల్ చౌహాన్, నాయకులు సురేష్ పమార్, కృష్ణ, మహేష్ నాయక్, దేవేందర్, శివాజీ నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మాజీ ప్రధాని పివి కృషి అమోఘం

### - ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటీ వెంకటేష్



**వీపనగండ్ల(మేజర్ న్యూస్):** దేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో కీలక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మాజీ ప్రధాని పీవి నరసింహారావు చేసిన కృషి మరువలేనిదని ఎంపీటీసీల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ శనివారం అన్నారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పునాదులు వేసిన మాజీ ప్రధానికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు దక్కడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా హరిత విప్లవ పీతమహుడు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు భారతరత్న అవార్డు దక్కడం హర్షనీయం అని అయన అన్నారు.

## విద్యార్థులే ఉపాధయులైన వేళ



**వీపనగండ్ల(మేజర్‌న్యూస్):** మండలంలోని కల్వరాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయంపాలన దినోత్సవన్ని జరుపుకొన్నారు. మండల విద్యాధికారిగా ఐదో తరగతి విద్యార్థిని రాధిక వ్యవరించగ అదే తరగతికి చెందిన విద్యార్థి కార్తీక్ ప్రధానోపాధ్యాయుడుగా వ్యవరించారు. వీరితో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను భోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులను పాఠశాల అధ్యాపకబృందం అందజేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయినిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుట్టు మిషన్ అందజేత




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామానికీ చెందిన కొవ్వూరి మోహన్ రావు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుట్టు మిషన్ కొవ్వూరి మోహన్ రావు సోదరుడు మదన్‌మోహన్ రావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విసిహెచ్ వెంకట రమణ, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ కొంగళ్ళ వెంకటయ్య, నాయకులు దేశం వెంకట్ రెడ్డి, నిజమొద్దిన్, కడల మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు, దామోదర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు నిర్మల తదితరులు ఉన్నారు.

## వేరుశనగ క్వింటాలకు ఏడు వేల ఆరు రూపాయలు

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు లో శనివారం వేరుశనగ కు గరిష్ట ధర ఏడు వేల ఆరు రూపాయలు, కనిష్ట ధర నాలువేల పంతొమ్మిది రూపాయలు, మోడల్ ధర ఆరు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది రూపాల ధర పలికిందని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనభై తొమ్మిది మంది రైతులు మూడు వేల ఆరు వందల అరవై బస్తాలు వేరుశనగ ను మార్కెట్ కు తేవడం జరిగిందని, ఒక వెయ్యి తొంబై ఎనిమిది క్వింటాలు అయినట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, రైతులు తమ పంటను నాణ్యతగా మార్కెట్ కు తీసుకురావాలని సూచించారు.

## భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి ఎన్నిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గొల్ల ఆంజనేయులు దాసర్ పల్లి గ్రామానికి చెందిన బచ్చామొల్ల భాస్కర్ రెడ్డి నీ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ని మరింత బలోపేతం చేస్తానని భాస్కర్ రెడ్డి తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - డీఎంహెచ్ఓ డా.కె.సుధాకర్ లాల్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పరిదిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై శనివారం వర్క్ శాప్ నిర్వహించడం జరిగింది. మార్చి నెల 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్‌లాల్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సూపర్ వేజర్ లకు పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మార్చి 3న పల్స్ పోలియో కేంద్రాల్లో పుట్టిన పాప నుంచి ఐదు సంవత్సరాలున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని, హార్డ్ రీచ్ ఏరియాల ఇటుకబట్టీలు, వలసకూలీలు, సంచారజీవనం చేసే పిల్లలకు తప్పనిస రిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. 3వ తేదీన పోలియో చుక్కలు మిగిలిపోయిన చిన్నారులకు 4, 5 తేదీల్లో సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఎస్ఎంవో అజార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలియో కార్యక్రమ నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డా. రవి కుమార్ నాయక్, డిప్యూటి డిఎంఎచ్ఓ డా. వెంకట్ దాస్, తారసింగ్, పాల్గొన్నారు.

## బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు పేర్కొన్నారు. వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో గావ్ చలో అభియాన్ లో భాగంగా పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో సాధించిన జాతీయ రాష్ట్ర విజయాలను ఇంటింటికి తిరుగుతూ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవాసీ కార్యకర్తగా విచ్చేసిన జిల్లా అధికార ప్రతినిధి, గావ్ చలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు పదేళ్లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలో రోజు బాంబు దాడులు, టెర్రరిస్టు దాడులు, అవినీతితో 14 లక్షల కోట్ల ప్రజా ధనం లూటీ చేశారని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఒక మత ఘర్షణ, బాంబు దాడులు, ఒక్క అవినీతి లేకుండా పాలన కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా రాష్ట్రంలోని 40 లక్షల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 6000/-, 19 లక్షల మందికి ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ల పంపిణీ, తెలంగాణ రాష్ట్రంలో 4500 కి.మీ కి జాతీయ రహదారుల నిర్మాణం, 4000 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం తెలంగాణ లో సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, ముద్ర లోన్ ద్వారా చిరు వ్యాపారులకు స్వయం సాధికారత, రాష్ట్రంలోని 14 రకాల చేతివృత్తుల కులాలకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా ఎలాంటి హామీలేని లోను ఇప్పించడానికి నరేంద్ర మోడీ నిర్ణయం చేశారని, గత శాసనసభ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అమలుకు హామీ గాని 420 బూటక హామీలతో అధికార పీఠం ఎక్కారని డిసెంబర్ 9న అధికారం వచ్చిన వెంటనే రైతులకు క్వింటాల్ వరి ధాన్యానికి 500/- బోనస్, రెండు లక్షల రుణమాఫీ, 15 వేలు రైతుబంధు ఇప్పటిదాకా అందలేదని, ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులను మోసం చేశాడని , కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసే అవకాశం లేదని తెలంగాణ రాష్ట్రంలో 12 సీట్లు బిజెపి పార్టీ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ, బూత్ కమిటీ బూత్ కమిటీ అధ్యక్షులు పోనీమోని డాకేష్, నారాయణ, వారాల రాఘవేందర్, వారాల సంపత్, సతీష్ ,హరినాథ్ రెడ్డి, తిరుమలేష్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలో బాగంగా నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలిసి కేక్ కట్ చేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్ల సురేంద్ర చారి, కూర్వరాజు, మన్నెపు రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నీలి నరసింహులు, బాలన్న, బేరి నాగన్న, రవీందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, డాక్టర్ సుధీర్, జయాన్న,మిల్క్ కృష్ణయ్య, రఫీ, ప్రభు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతికి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ తీసుకొని వచ్చిన గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచి వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేయడానికి ముందడుగు వేస్తూ ఇప్పటికే రెండింటిని అమలులోకి తెచ్చిందని మరో రెండు పథ కాల అమలుకు చర్యలు చెపట్టిందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులను గుర్తించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ దృష్టి సారించిందని తెలిపారు.అర్హు లైన వారు వివరాలను అందజేయాలని కోరారు. 200 యూని ట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ మీటర్ల సర్వీస్ నంబర్లు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సెల్ఫోన్ నంబర్లను సేకరిస్తూ నెల విద్యుత్ బిల్లింగ్ను ఇచ్చే హ్యాండ్ మిషన్లలో నమోదు చేస్తున్నారని వెల్లడించారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ విని యోగించే వారికి ఉచితంగా విద్యుత్ అందించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇళ్లలో అద్దెకు ఉండే వారి వివరాలను కూడా సేకరిస్తున్నారని తెలిపారు. రేషన్‌కార్డ్‌లో ఉన్న లబ్ధిదారుల్లో ఒకరికి మాత్రమే ఉచిత విద్యుత్ అందనుందని తెలిపారు. ఒక్కో ఇంట్లో అధికంగా మీటర్లు ఉన్నా రేషన్ కార్డు ఆధారంగా ఒకరు మాత్రమే అర్హులుగా గుర్తిస్తారని తెలిపారు. అధికారులు ఇళ్లలో అద్దె ఉంటున్న వారి రేషన్ కార్డును పరిగణలోకి తీసుకుంటారని,కమర్షియల్ కనెక్షన్లను పరిగణలోకి తీసుకోవడం లేదని గుర్తుచేశారు. ఈనెల 15లోపు ఇంటింటికీ తిరిగి వివరాల సేకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో ట్రాన్స్కో అధికారులు నిమగ్నమయ్యారని వారికి సహకరిస్తూ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువత ఈ పథకం మార్గదర్శకాలను ప్రజలకు వివరించి త్వరితగతిన వివరాలను నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా గ్రామాలలో కృషి చేయాలని కోరారు. వచ్చేనెల ఉచిత విద్యుత్ అందే అవకాశముందని దీంతో నిరుపేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## పీయూ పరిధిలో ప్రారంభమైన పీజీ 3వ సెమిస్టర్ పరీక్షలు

**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పీయూ పరిధిలో 7 పరీక్ష కేంద్రాలలో ఎంఎ తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ మరియు ఎం.స్కూల్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ జూలోజి మొదలగు పీజీ కోర్స్‌ల విద్యార్థులు పరీక్షలు రాశారు.ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్ యూనివర్సిటీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలని,విద్యార్థులు బార్ కోడ్ పై సబ్జెక్టు,రూల్ నెం, కోడ్ లు సరి చూసుకోవాలని అన్నారు.వీసీ తో పాటు పరీక్షల నియంత్రణ అధికారి డా కె.రాజ్ కుమార్, ఓ ఎస్డీ టు విసి వీసీ డా మధుసూదన్ రెడ్డి,చీఫ్ సూపరింటెండెంట్ డా చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య ఉన్నారు.

## జిల్లాప్రధాన కార్యదర్శి కిషన్ రావు జన్మదిన వేడుకలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో కిషన్ రావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన కుర్వ బాలు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేద్దాం
### - నిర్వాహకుడు పాత్లావత్ చంద్రశేఖర్ నాయక్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 15వ తేదీన జరుపుకునే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవా లాల్‌మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిద్దామని పెద్దబాయి తండా సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ కమిటీ కార్యక్రమ నిర్వాహకుడు పాత్లావత్ చంద్రశేఖర్ నాయక్ పిలుపునిచ్చారు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని పెద్దబాయి తండాలో ఫిబ్రవరి 15వ తేదీన ఉదయం సేవాలాల్ మహారాజ్‌కు హెూమం, పాలాభిషేకం, భోగ్ బండార్, కార్యక్రమం ఉంటుందని అలాగే సాయంత్రం మరియమ్మ మాత కు ప్రత్యేక పూజతో పాటు నైవేద్య సమర్పించే కార్యక్రమాలు ఉంటాయని శనివారం నిర్వాహకుడు చంద్రశేఖర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ ఉదయం నిర్వహించే సేవాలాల్ మహారాజ్ జయంతిలో భాగంగా హెూమం, పాలాభిషేకం భోగ్ భండార్ కార్యక్రమం తో పాటు సాయంత్రం మరియమ్మ మాతకు సంబంధించిన ప్రత్యేకపూజ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని కావున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గిరిజనులు సేవాలాల్ భక్తులు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలాల్ ఆశీస్సులు పొంది సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ నాయక్ కోరారు .

## సకాలంలో రుణాలు చెల్లించాలి
### - ఐఒబి మేనేజర్ రవీందర్ బాబు



**వీపనగండ్ల(మేజర్ న్యూస్):** మహిళా సంఘాల సభ్యులు. రైతులు తీసుకున్న వివిధ రకాల రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ మనుగడకు దోహదపడా లని వీపనగండ్ల ఐఒబి మేనేజర్ రవీందర్ బాబు సూచించారు. శనివారం వీపనగండ్ల లోని ఐఒబిలో అయన విలేఖరులతో మాట్లాడారు. రైతులు పంటపె ట్టుబడి కోసం తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యూ వల్ చేసుకోవాలన్నారు. స్థానిక శాఖ పరిధిలోని గ్రామాలలో మొత్తం 2800 మంది రైతుల పంట రుణాలు మాఫీ అయ్యాయని 578మంది రైతులకు టెక్నిక ల్ సమస్య కారణంగా రుణాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కొందరు రైతులు పంట పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలను రెన్యూవల్ చేసుకోలేదని అట్టి రుణాలకు ఒడ్డి ఎక్కువగా పడుతుంది అన్నారు. మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి కోసం తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి దోహదప డాలన్నారు. రైతులు తమ భూములను మాదిగేజ్ చేసి తీసుకున్న రుణాలు. వ్యాపార అభివృద్ధి కోసం తీసుకున్న ముద్రలోన్ రుణాలు ఒన్ టైం సెటిల్ మెంట్ కింద రుణాలు చెల్లించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తీసుకున్న వారు సద్వినియోగం చేసుకోవాలి అని మేనేజర్ సూచించారు.

## మండలంలో సత్యయాదవ్ పర్యటన



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సత్య యాదవ్ శనివారం పర్యటించారు దామ రగిద్ద ఉపసర్పంచ్ శ్రీనివాసుల పదవీ కాలం ముగియ డంతో ఉపసర్పంచ్ ను సన్మానించారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు సత్యయదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి సర్పంచులు గేలవాలన్నారు కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడుసత్యనారాయణ తోటకడి అశోక్ కౌన్సిలర్ శ్రీనివాసు కమలపుర్ బాలరాజ్ బిజెపి యువనేత వత్తు గుండ్ల నామాల లాలాప్పా తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌వికెఎం పాఠశాలలో అంబరాన్ని అంటిన క్రీడా సంబరాలు





**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** ఎస్‌వికెఎం పాఠశాల వేదికగా ఆ యాజమాన్యం శనివారం నిర్వహించిన "క్రీడోత్సవ "పోటీలు కన్నుల పండుగగాను ,పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ఘనంగా నిర్వహించారు. అండర్-14 బాలబాలికల విభాగంలో జరిగిన పోటీల్లో రాజధాని హైదరాబాద్ నుండి మూడు స్కూళ్లు పాల్గొనగా, మహబూబ్ నగర్ జిల్లా చుట్టూ ప్రక్కల నుండి ఎనిమిది స్కూళ్ళు ఎస్ వి కె ఎంవిద్యార్థులతో కలుపుకొని మొత్తంగా 12 స్కూళ్ళు ఈ క్రీడోత్సవా పోటీల్లో పాల్గొన్నాయి. కబడ్డీ, ఖో-ఖో, వాలీ బాల్, బాస్కెట్ బాల్ మరియు హ్యాండ్ బాల్ సహా అయిదు ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడోత్సవ్ పోటీలను పర్యవేక్షించడానికి మరియు వారి అమూల్యమైన జ్ఞానాన్ని పంచుకునేందుకు క్రీడా రంగం నుండి ఎంతో మంది నిపుణులు మరియు అనుభవజ్ఞులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. పోటీలకు విచ్చేసిన పాఠశాల వారికి భోజనం సదుపాయాల కల్పించి వారి పై ఎలాంటి రవాణా భారం పడకుండా వారి రవాణా ఖర్చు మొత్తం పాఠశాల యాజమాన్యం చెల్లించడం ఎంతో హర్షణీయం. 5 ఆటల్లో గెల్చిన ప్రతి ఒక్క జట్టు కి బహుమతి, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క పాఠశాలకు కూడా బహుమతులను అందజేశారు. విద్యార్థులకు మెడల్స్ అందించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపే ఇలాంటి కార్యక్రమాలు అవసరం ఎంతో ఉందని, భవిష్యత్తులో ఇలాంటి "క్రీడా ఉత్సవాలు" చాలా జరగాలని అందుకు తమవంతు కృషి చేస్తామని ఎస్ వి కె ఎం ప్రధానఉపాధ్యాయులు గౌరవనీయులైన డా. ఎబెనెజర్ సంతోషాన్ని వ్యక్తం చేసారు.

# స్థానిక అభ్యర్థితోనే అభివృద్ధి సాధ్యం
### - స్థానికులకే లోక్ సభ టిక్కెట్లు ఇవ్వాలి - యం.డి.ఎఫ్ చైర్మెన్ మున్నూరు రవి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** స్థానిక అభ్యర్థితోనే అభివృద్ధి సాధ్యమని, రాజకీయ పార్టీలన్ని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని స్థానిక అభ్యర్థికే లోక్ సభ టికెట్ కేటాయించాలని మహబూబ్ నగర్ డెవలప్ మెంట్ ఫోరం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మన ఊరు మన అభివృద్ధి అనే నినాదంతో శనివారం జడ్చర్లలోని టిఎన్‌జిఓ భవనంలో మహబూబ్ నగర్ డెవలప్ మెంట్ ఫోరం సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యం.డి.ఎఫ్ చైర్మెన్ మున్నూరు రవి మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులకే అన్ని రాజకీయ పార్టీలు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన వారు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారన్నారు. స్థానికంగా అవగాహన ఉన్న వారు , ఇక్కడి ప్రజలతో సత్సంబంధాలు కలిగివున్నా కూడా ఇక్కడి నేతలకు అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇప్పటివరకు ఎంపీలుగా ఎన్నికైనా వాళ్లలో కేవలం ఇద్దరు స్థానికులు మాత్రమే ఎంపిలుగా ఎన్నికైనారని గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీల్లో స్థానికంగా ప్రజాసేవ చేయగలిగే నాయకులకు టికెట్ ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలు కూడా ఈ విషయంపై ఆలోచించాలన్నారు. రాజ్యాంగ ప్రకారం దేశంలో ఎక్కడైనా పోటీ చేసే స్వేచ్ఛ ఉందని.. దానికి తాము వ్యతిరేకం కాదన్నారు. ఈ ప్రాంత ప్రయోజనాల దృష్ట్యా. అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజల అభీష్టం మేరకే ఈ డిమాండ్ ని లేవనెత్తక తప్పడం లేదన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారిణి , సామాజిక కార్యకర్త సాజిదా సికిందర్, రాష్ట్ర ఫకీర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్ పాషా, సామాజిక కార్యకర్త అనిల్ కుమార్ లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు హాజరై తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యం.డి.ఎఫ్ గౌరవాధ్యక్షులు కేంద్ర చేనేత, జౌళి శాఖ బోర్డ్ మాజీ సభ్యులు సారంగి వినయ్ కుమార్, జడ్చర్ల యం.డి.ఎఫ్ కన్వీనర్ సీనియర్ అడ్వకేట్ నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ యం.డి.ఎఫ్ మైనార్టీ విభాగం కన్వీనర్ మసీవుద్దీన్, సంస్థ సభ్యులు పటేల్ వెంకటేష్ , ముసంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## పాలమూరు అధ్యాపకునికి డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం లో గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఆదెర్ల కరుణాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కృష్ణమ్మ - ప్రతాప్ రెడ్డి రైతు కుటుంభానికి చెందిన వారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ సి. మధుమతి పర్యవేక్షణలో కంప్యూటర్ సెల్ఫ్ ఎఫికసీ, కంప్యూటర్ యంక్సైటీ అండ్ ఆటిట్యూడ్ టు వర్డ్స్ ఈ లెర్నింగ్ అమంగ్ బి. ఎడ్ స్టూడెంట్స్/అనే అంశంపై పిఎచ్‌డి. పూర్తి చేసి పట్టా పొందారని శనివారం ప్రకటనలో తెలిపారు. కరుణాకర్ రెడ్డి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమద్దులలో, ఇంటర్మీడియట్ పెద్దకొత్తపల్లి లో, డిగ్రీ మహబూబ్నగర్లో, ఏం.ఈడి కృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపూర్ నుండి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి సైకాలజీ చదివి 2013 లోని నెట్ ఎగ్జామ్ పాసయ్యారు. గతంలో విద్యార్థుల పోటీ పరీక్షల కోసం తెలుగు అకాడమీ మరియు నీల్ కమల్ పబ్లికేషన్స్ ద్వారా రెండు పుస్తకాలు వ్రాసి పలువురి మన్ననలు పొందారు. జాతీయ - అంతర్జాతయ స్థాయి సేమినార్లలో పాల్గొన్నారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ ఎంట్రన్స్ పరీక్షలకి గత దశాబ్ద కాలంగా అబ్జర్వర్ గా పని చేస్తున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ అభినందించారు. విశ్వవిద్యాలయం పరిశోధనలకు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఓఎస్డి టు వైస్-చాన్సులర్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ జంగం విశ్వనాథ్, డాక్టర్ భూమయ్య, పిఆర్ఓ డాక్టర్ ఎస్.రవికుమార్, డాక్టర్ ఆంజనేయులు, వినోద్ కుమార్, డాక్టర్ విజయలక్ష్మి, జయ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు..

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్లో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16వ తారీఖున నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతంగా కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మర్చిపోయినారు నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మార్చి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మతతత్వ శక్తులు ఇప్పుడు రామాయణ ప్రారంభోత్సవం అక్షింతలు పంపిణీ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చారని వారు మండిపడ్డారు హమాలీలందరికీ వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రమాదంలో మరణించిన అమాలి కూలీలకు 10 లక్షల నష్టపరియాల ఇవ్వాలని అట్టడుగు వర్గాలపై అలిచివేతలను అరికట్టాలని సామాజిక న్యాయం కాపాడాలని సార్వత్రిక న్యాయమైన విద్య వైద్య ఉచితంగా అందించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 2600/- ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు బాలస్వామి జంగయ్య యాదయ్య యాదమ్మ అలివేలు శిరీష పద్మ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## కీలకమైన విద్యారంగానికి బడ్జెట్ లో మరిన్ని నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్



**మహబూబ్నగర్ అర్బన్ మేజర్న్యూస్:** 2024-25 సంవత్సరానికిగాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891 కోట్లతో కూడిన బడ్జెట్‌లో విద్యా రంగానికి రూపాయలు 21,389 కోట్లు కేటాయించారు వీటితోపాటు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను సకాలంలో అందజేస్తామని హామీ ఇచ్చారు కానీ గత ప్రభుత్వం మూడు నెలలుగా స్కాలర్షిప్లు ఇవ్వకుండా విద్యార్థులకు నష్టం చేకూర్చిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తక్షణం స్కాలర్షిప్ల కోసం 500 కోట్లు మాత్రమే కేటా యించడం సరికాదు. పెండింగ్ ఉన్న బకాయిలు మొత్తం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం. ఐటిఐ కళాశాలలో మరింత వైభవం తీసుకొస్తామన్న సర్కార్ తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధి మీదగా బాటలు వేయాలని కోరుతున్నాం రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించకుండా వాటికి కూడా కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదు కావున విద్యారంగంపై గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధి దిశగా బాటలు వేయాలని కోరుతున్నట్లు ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు

## గజమాలతో ఘనంగా సత్కరించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ అనంతరం గజమాలతో ఘనంగా సత్కరించిన, యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోండి విద్యుత్ ఏఇ. శ్రీశైలం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల వారు గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు రెండు వందల యూనిట్లు ఉచితంగా పొందేందుకు గాను విద్యుత్ వినియోగదారులు రేపటి నుంచి మీ ఇంటి వద్దకు వచ్చే బిల్లు కొట్టే వారికి, నమోదు చేసుకునే వారికి, రేషన్ కార్డ్, ఆధార్ కార్డులను చూపించి మీయొక్క సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించాలని ఎస్పిడిసిఎల్ఎస్సీ వనపర్తి నాగేందర్ కుమార్ తెలిపారు అని రేవల్లి విద్యుత్ ఏఇ శ్రీశైలం ప్రెస్ నోట్‌లో వివరించారు. ఈ విద్యుత్ ఏఇ శ్రీశైలం మాట్లాడు తూ మండలంలో నీ అన్ని గ్రామాల ప్రజల ఇండ్ల వద్ద లేకపోతే, వినియోగదారుల వద్దకు ఒకవేళ కొన్ని అనివార్య కారణాల వలన సిబ్బంది రానప్పుడు, మీ దగ్గరలోని అందుబాటులో ఉన్న మండల విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో గాని, విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో వివరాలను ధ్రువీకరించుకోవాలని తెలిపారు. దీనిని విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆహ్వాన పత్రికలో కేంద్రమంత్రి పేరు పెట్టకపోవడం అన్యాయం - అలంపూర్ పట్టణ అధ్యక్షులు నాగమద్దిలేటి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** దక్షిణ కాశీ అయిన అలంపూర్లో ఫిబ్రవరి 10 తేదీ నుండి ఫిబ్రవరి 14 తేదీ వరకు జరిగే అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆహ్వాన పత్రికల్లో కేంద్ర మంత్రివర్యులు. కిషన్ రెడ్డి పేరు కూడా వేయకుండా కేవలం రాష్ట్ర మంత్రులది స్థానిక నాయకులది వేయడం సరైన పద్ధతి కాదని ఎందుకంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అలంపూర్‌కు చాలా నిధులు రూ.36 కోట్ల రూపాయలు ప్రసాద్ స్కీం కింద నిధులు కేటాయించారన్నారు. అలంపూర్ ఆలయాలు అన్నీ కూడా కేంద్ర పురావస్తు శాఖ పరిధిలోకి వస్తాయి కేంద్ర పురావస్తు శాఖ మంత్రి శాఖ మంత్రి అయిన కిషన్ రెడ్డి పేరు వేయకపోవడం ఆలయ పాలకమండలి మరియు ఈవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించి మరియొక సారి ఈ విధంగా జరగకుండా చూస్తామని తెలియ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులుజగన్మోహన్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మద్దిలేటి పాల్గొన్నారు.

## పల్లెకి పోదాం.... బిజెపిని పటిష్టం చేద్దాం - బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్న్యూస్:** పల్లెకి పోదాం అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి బిజెపి కార్యకర్త వెళ్లి బూత్ కమిటీని పటిష్టం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నారీ శక్తివందన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు. మూడు నెలల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం , బిజెపి వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి రామన్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, చెన్నయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన , మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, నాగర్ కర్నూల్ పార్లమెంటు కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న, వివిధ మండలాల అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంల పరిశీలన విజయవంతం - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి, 5 నుండి ప్రారంభమైన ఈవీఎం ల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం వనపర్తి ఆర్డిఒ కార్యాలయ భవనంలో ఈ. వి.యం మొదటి స్థాయి పరిశీలన పూర్తి కాగా అనంతరం పక్కనే ఉన్న ఈవీయం గోదాం లో ఈవియం లను భద్రపరచగ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీయంల ఫస్ట్ లెవల్ చెకింగ్ విజయవంతంగా పూర్తి అయ్యిందని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 6 రోజుల పాటు ఈ.సి. ఐ.ఎల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మొదటి స్థాయి పరిశీలన చేయటం జరిగిందన్నారు. ఎఫ్.ఎల్.సి పూర్తి అయ్యాక అన్ని ఈవియంలు గోదాములో భద్రపరచి అందులో నుండి 15 ఈవియం లు సిబ్బంది శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తీసుకోవడం జరిగిందన్నారు. శిక్షణ కొరకు తీసుకున్న ఈ వి.యంలు కలెక్టరేట్ లోని ఈవి.యం గోదాం లో భద్రపరచడం జరిగింది. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.జే.పి నుండి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వేణాచారి, టి.డి.పి నుండి కే. శేఖర్, సి.పి. ఐ నుండి రమేష్, బా.రా.స నుండి జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి విద్యయే ప్రధానం

**- బోయలగూడెం విద్యార్థులతో ఎంపీపీ ముఖాముఖి - బాలల హక్కులు,బాల్య వివాహాలపై అవగాహన**

**- 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతయే లక్ష్యం**





**ధరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండల బోయలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి వైస్ ఎంపీపీ మేకల సుమతి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో ఎంపీపీ చర్చించారు. ఈ చర్చలో విద్యార్థులు తమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం గురించి మరియు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని కోరారు..మా ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున మూల పల్లె కాబట్టి మా పాఠశాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో ప్రత్యేక దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ మేకల సుమతి ఎంపీపీ విజయ్ కుమార్ ని కోరారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలని ఎంపీపీ ని కోరారు. ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తా అన్నారు. విద్యార్థి భవిష్యత్ కు పదవ తరగతి ఫలితం చాలా ముఖ్యమైనది అని తెలిపారు.ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధనకు అహర్నిశలు శ్రమించాలి అని అన్నారు.చదువు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది అన్నారు. మన జీవన మనుగడకు చదివే మూలం అని అన్నారు.బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని మండలానికి ,ఈ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.గట్టు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరత ,మౌలిక వసతులు మరియు పాఠశాలల విద్యాభివృద్ధికి కావలసిన అంశాలు అన్ని ప్రతి పాఠశాల నుంచి ఒక డాక్యుమెంటరీ రూపంలో తయారు చేయించి ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు మూఢనమ్మకాలు బాల్యవివాహాలు,బాల కార్మిక వ్యవస్థ ,బాలల హక్కుల పై అవగాహన కలిగి ఉండి మన హక్కులు మనమే సాధించుకోవాలని విద్యార్థుల ఉత్సాహం నింపారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మన ఇండ్ల నుంచే ప్రారంభించాలని కోరారు. పదో తరగతి విద్యార్థులందరికీ ఎగ్జామినేషన్ కిట్ ను అందించారు .అలాగే ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో 10/10 జిపిఏ పాయింట్లు సాధించిన ప్రతి విద్యార్థికి 5016/- రూపాయలు బహుమానంగా ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేకల సుమతి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్సభ్యులు ఇమాం సాబ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ అంగడి బస్వరాజు ,మాజీ సర్పంచ్ రాణి వీరేశ్ గౌడ్,మాజీ %ంఎఎ% చైర్మన్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్,ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామ యువత చిన్న రామన్న, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఉత్సవాలకు రండి - మాజీ ఎంఎల్యే లక్ష్మారెడ్డి, అభిమన్యురెడ్డిలను ఆహ్వానించిన గిరిజన నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్** గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 15న ఊరంచు తాండలో జరిగే మహా భోగ్ బండార్ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించొడ్ అభిమాన్య రెడ్డిని గిరిజన నాయకులు కార్యకర్తలు ఆహ్వానించారు .ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి హాజరు అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గిరిజన నాయకులు లింబ్యా నాయక్ చందర్ నాయక్ శంకర్ నాయక్ రాములు నాయక్ రాజు నాయక్ మాన్య నాయక్ నర్సింహా నాయక్ చందు నాయక్ రవి నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కృష్ణ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముడుమాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా ముభీనా, డీఈఓగా ఈ.శృతి, ఎంఈఓగా సి.నందిని, జిహెచ్ఎంగా ఎ.గణేష్, పాఠశాల చైర్మన్‌గా హన్మంతు, సర్పంచ్‌గా సిద్దిలింగమ్మ, ఉపాధ్యాయులుగా అనురాధ, కె.మహేశ్వరి, కె.శివలీల, ఎం.తిలక్, పి.అనురాధ, టి.శ్రీజ, నితిన్, నవీన్, హన్మంతు, మహేంద్రలు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి,పట్టుదల క్రమశిక్షణ మరియు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేస్తూ భవిష్యత్తులో ఉత్తమ పదవులు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష కుమార్, కవిత, రేణుక, ఆనంద, కలీంశివయోగి, లక్ష్మీ, అపురూప తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రదర్శనలు



**పాలమూరు మేజర్‌న్యూస్:** నవపేట్ మండలం పోమల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రదర్శించిన పలు ప్రయోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రోజురోజుకు శాస్త్రీయ పరిజ్ఞానం విస్తరిస్తున్నప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలతో ప్రజలు మోసపోతుంటారని, దేనిని గుడ్డిగా నమ్మరాదని, శాస్త్రీయ అవగాహనతో శ్రద్ధగా చదువుకొని ముందుకు సాగాలని ప్రయోగాల ద్వారా వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాములు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సంస్థ విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభి నందనీయమని కొనియాడారు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి : ఎస్సై బి నరేష్

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో శనివారం నూతన ఎస్సైగా బి నరేష్ బాధితులు చేపట్టాడు ఆయన మాట్లాడుతూ ప్రజల సంరక్షణ ముఖ్యమని,శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని అలాగే పాత నేరస్థులపై నిఘా ఉంచుతామన్నారు చట్టాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గతంలో శాంతినగర్ లో విధులు నిర్వహించానని అనంతరం వికారాబాద్ లో విధులు నిర్వహించి తిరిగి ఐజకు వచ్చానని తెలిపారు గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది కాబట్టి ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

## మల్లు రవిని సన్మానించిన విద్యుత్ శాఖ అధికారులు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా మల్లు రవిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో శనివారం రోజు రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు హైదరాబాద్ లోని ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లురవిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. మొట్టమొదటిసారిగా హైదరాబాదులో విద్యుత్ శాఖ అధికారులు మల్లురవిని కలిసి సన్మానించడం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖ జిల్లా అధ్యక్షుడు శాలన్న తెలిపారు. రాష్ట్రంలోని ఉన్న విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి వెళ్లాలని ఢిల్లీలో అధికార ప్రతినిధిగా ఉన్న మల్లు రవిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# చాగాపురం రైతు వేదికలో ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవం




**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** ఇటిక్యాల మండలం లో శనివారం ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు చాగాపురం రైతు వేదిక నందు ప్రతి ఏటా నిర్వహిస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా రైతులకు పప్పు ధాన్యాల సాగు ఆవశ్యకత మరియు పప్పు ధాన్యాల ఆహారంగా తీసుకోవడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భరత సింహ మాట్లాడుతూ సాధారణగా పప్పు ధాన్యాలు సాధారణ కరువులు, వాతావరణ సంబంధిత విపత్తులను తట్టుకోగలుగుతాయి. అందువల్ల రైతుల పంటకు భద్రత, ఆర్థిక స్థిరత్వం కలుగుతాయి. వీటిని ఆహారంగా తీసుకోవడమే కాదు. వాణిజ్య పంటలుగా విక్రయించవచ్చు కూడా. అందుకే ఇవి రైతులపాలిట వరాలుగా చెప్పుకోవచ్చు. నేల సారాన్ని పెంచుతాయి పప్పు ధాన్యాలు లేదా అపరాల్లో నైట్రోజన్? ఫిక్సింగ్ లక్షణాలు ఉంటాయి. కనుక ఇవి నేల సారాన్ని పెంచుతాయి. ఫలితంగా వ్యవసాయ భూమి ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్నాయి. కనుకనే యూఎన్ ఏటా ఫిబ్రవరి 10న ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. క్యాన్సర్ నివారణకూ పప్పులో గ్లైసమిక్స్ ఇండెక్స్ స్థాయి తక్కువగా ఉంటుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉంటుంది. అంటే పరోక్షంగా షుగర్ పేషంట్లకు పప్పులు మేలు చేస్తాయి. కంది, మినుము పప్పులను తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల నివారణ సాధ్యం అవుతోందని పరిశోధనల్లో తేలింది. అలాగే చర్మ ఆరోగ్యంతో పాటు కాంతివంతంగా కనిపించటంలో పప్పులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రైవేటీకరణ వద్దు - జోగులాంబ గద్వాల విద్యుత్ శాఖ జిల్లా అధ్యక్షుడు సాలన్న



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** విద్యుత్తు ప్రైవేటీకరణ చేయవద్దని జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖ అధ్యక్షుడు శాలన్న అన్నారు. శనివారం రోజు హైదరాబాదులోని విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఆలిండియా ఫెడరేషన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జోగులాంబ గద్వాల జిల్లా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల నుండి ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా అధ్యక్షుడు శాలన్న మాట్లాడుతూ విద్యుత్ శాఖ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తామని ఉన్న ఆలోచనను విరమించుకోవాలని ప్రైవేటీకరణ చేస్తే రాష్ట్రంలోని ఉన్న దేశంలోని ఉన్న లక్షలాదిమంది ఉద్యోగలు విద్యుత్తు వినియోగించే లబ్ధిదారులు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు. విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ చేస్తే ప్రైవేటు యజమాన్యం ఇష్టం వచ్చినట్లు అటు వినియోగదారులపై ఇటు విద్యుత్ శాఖ ఉద్యోగులపై ఆంక్షలు విధించి ఇష్టం వచ్చినట్లు తమ పరిపాలన కొనసాగిస్తారని కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ చేయకుండా ఆలోచించాలని ప్రభుత్వాన్ని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ విద్యుత్ శాఖ జిల్లా అధ్యక్షుడు రామరాజు సెక్రటరీ విజయకుమార్లు మాట్లాడుతూ విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ చేసే అనేక సమస్యలు తలెత్తుతాయని ప్రభుత్వం మరోసారి ఆలోచించి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యుత్ శాఖలో లక్షలాదిమంది ఉద్యోగస్తులు విధుల్లో ఉన్నారని వారి వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రైవేటు వ్యవస్థ ద్వారా చాలా ఇబ్బందులు పడతారని తెలిపారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు మెజార్టీ సీట్లు కేటాయించాలి

## - బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో బీసీ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, మక్తల్ తహసిల్దార్ సువర్ణ రాజులు హాజరై అడిగితే వచ్చేది శూన్యం హాజరైపోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరించారు.బీ సీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, మాట్లాడుతూ 75సంవత్సరాల గణతంత్ర దేశంలో బీసీలు కనీస హక్కులకు కూడా నోచుకోవడం లేదని, అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులందరూ ఒక ప్రణాళిక ప్రకారం, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్ధిక, రాజకీయ, పరిశ్రామిక రంగాలలో బీసీ లను అణచివేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో 70%కు పైగా ఉన్న బీసీలు రాజకీయ పార్టీల పల్లకి మోసే కూలీలుగానే ఉండాలా, పాలనలో భాగస్వామ్యం అవసరం లేదా మెజార్టీ ప్రజలైన బీసీలకు ప్రభుత్వ రంగ సంస్థలలో సమాన వాటా దక్కకుండా వారు సమగ్ర అభివృద్ధి చెందకుండా ఇది ఎలా ప్రజాస్వామ్య దేశం అవుతుందని పాలకులను ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 8 సీట్లు కేటాయించాలని , మహబూబ్ నగర్ పార్లమెంటులో 65 శాతం పైగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటు సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2014,, 2019 పార్లమెంటు ఎన్నికలకు ముందు పార్టీలోకి వలస వచ్చిన అగ్రకుల నాయకులకు పార్లమెంటు సీటు కేటాయించి బీసీ సామాజిక వర్గానికి చెందిన బండారి శాంతి కుమార్ కు బిజెపి పార్టీ తీరని అన్యాయం చేసి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఈసారైనా బండారి శాంతి కుమార్ కు పార్లమెంట్ సీటు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోని రాజకీయ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు తగిన గుణపాఠం చెబుతారనిహెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్ ముదిరాజ్, యంపీటీసీ వెంకటయ్య, ఫిషరీష్ మార్కెట్ సొసైటీ అధ్యక్షుడు సిరిపె వెంకటేష్,, మారెప్ప, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ కొరకు ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటు చేయండి : విశ్రాంత పి.ఈ.టి, బీ.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్:** మక్తల్ మినీ స్టేడియాన్ని డిగ్రీ కాలేజీకి అప్పజెప్పడం సమంజసం కాదు .1995 నుండి వివిధ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఈ గ్రౌండ్ లో ఇచ్చి వందల మందిని రాష్ట్రస్థాయిలో, 76 మందిని జాతీయస్థాయిలో, ముగ్గురిని అంతర్జాతీయ స్థాయిలో, 26 మందిని క్రీడా పాఠశాలకు, ముగ్గురిని క్రీడా అకాడమీ లకు, 28 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా,పిఈటిలుగా ఈ గ్రౌండ్లో తీర్చిదిద్దడం జరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మక్తల్ కు క్రీడారంగంలో మంచి పేరు తేవడం జరిగింది. విశ్రాంత పిఈటి గోపాలం అన్నారు క్రీడాకారులకు అవసరమైన క్రీడామైదానాన్ని డిగ్రీ కళాశాలకు అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం ఆలోచన చేయండి. విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ,క్రీడలు కూడా అంతే అవసరమని ప్రభుత్వము, ప్రజా నాయకులు గుర్తించాలని, ప్రతిరోజు ఈ గ్రౌండ్లో చాలామంది వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతున్నారని, చాలామంది వాకింగ్ చేస్తున్నారని ,క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము ,మానసిక ఉల్లాసము, శారీరక దృఢత్వం, సమాజంలో గౌరవము, ఎలాంటి రోగాలు దరి చేరవని, ఎన్నో రకాలైన లాభాలు క్రీడల వలన కలుగుతాయని మన మక్తల్ కీర్తి ప్రతిష్టలను పెంచుతాయని జిల్లా కలెక్టర్ , మక్తల్ ఎమ్మెల్యే గుర్తించి, డిగ్రీ కాలేజీ కొరకు ప్రత్యామ్నాయని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . 2017 లో ఒక కోటి 60 లక్షలతో ఈ యొక్క స్టేడియాన్ని అసంపూర్తిగా నిర్మించి క్రీడాకారులకు అందుబాటులో తేలేకపోయారని, ప్రస్తుతము ఉన్నదానిని డిగ్రీ కాలేజీకి ఇవ్వడం మీకు తగునా అని మిమ్ములను ప్రశ్నిస్తున్నాను. ఆలోచన చేయండి, పునర ఆలోచన చేసి ,ఈ మినీ స్టేడియానికి బదులుగా డిగ్రీ కాలేజీ కొరకు ప్రత్యామ్నాయంగా వేరే భవనాన్ని సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వము కోట్ల రూపాయలతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించి వాటికి ఇన్చార్జిలను గాని, కోచ్ లను గాని నియమించలేదు. క్రీడా ప్రాంగణాలకు క్రీడా పరికరాలను సమకూర్చలేదు, ఫలితంగా ఆయా క్రీడా ప్రాంగణాలలో ముళ్ళ కంపలు, గడ్డి మొక్కలు మొలచి అందర్నీ ఆకర్షిస్తున్నాయి. కనీసము ఈ కొత్త ప్రభుత్వమైన క్రీడా ప్రాంగణాలకు అవసరమైన కోచులను, ఇన్చార్జీలను, క్రీడా పరికరాలను సమకూర్చి మన రాష్ట్రం దేశంలోనే క్రీడారంగంలో ముందుకు వెళ్లే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఒక క్రీడాకారునిగా, వ్యాయామ ఉపాధ్యాయునిగా, రాష్ట్ర ఉత్తమ పిఈటి అవార్డు గ్రహీతగా ఆలోచన చేస్తున్నానని ,మక్తల్ మినీ స్టేడియాన్ని డిగ్రీ కాలేజ్ కొరకు వినియోగించుకోకుండా, పునరాలోచన చేసి ,డిగ్రీ కాలేజ్ కొరకు వేరే భవనాన్ని సమకూర్చాలని ప్రభుత్వానికి విశ్రాంత పీడీ బిగోపాలం కోరారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎరుకలి రామకృష్ణ కుమారుడు అనారోగ్య కారణలతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కురువ పెద్ద మల్లయ్య అనారోగ్య కారణంతో మృతి చందడంతో ఎమ్మెల్యే 5000 రూపాయలు ఆర్థిక సాయం పంపించగా కాంగ్రెస్ కార్యకర్తలు అ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మృతి చెందడంతో ఈ విషయాన్ని మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా కేశపోగు గౌతమ్ నియామకం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని జేబీఎస్ఎస్ హాల్లో శుక్రవారం జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ సమావేశంలో వనపర్తి బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా కేశపోగు గౌతమ్‌ను నియమించారు. ఈ సందర్భంగా కేశపోగు గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వనపర్తి పట్టణ అధ్యక్షుడి పదవిలో నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు, జిల్లా అధ్యక్షుడు గూడెం ఎల్లస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ సెగ్మెంట్ నుంచి బహుజన్ సమాజ్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లస్వామి, వనపర్తి మండల అధ్యక్షుడు దండు రాజు, వనపర్తి పట్టణ ఉపాధ్యక్షుడు గంధం భరత్ కుమార్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని జీల్లేల గ్రామానికి చెందిన బొందల యాదగిరి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యం కల్పించారు, అనంతరం 5 వేలు నగదు, క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు, కుర్మిద్ద మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బాల మైసయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యులు బాల్‌జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాములు, శ్యాంసుందర్ రెడ్డి, మహేందర్, మల్లయ్య, బాలరాజ్, బీరయ్య, శ్రీశైలం, బాలస్వామి, రామకృష్ణ, శ్రీహరి, ప్రభాకర్, జంగయ్య, కృష్ణ, నరసింహ, శ్రీను గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం ఎఎస్ఐ సురేందర్ బాబు అధ్వర్యంలో విద్యార్థినుల భద్రత కోసం వారికి భరోసా కల్పిస్తూ ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ వేదింపులకు గురైనా, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,లు విద్యార్థులు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు గురిచేసిన ఒకపేపర్‌లో కంప్లైంట్ రాసి పిర్యాదుల బాక్సుల్లో వేయాలని ఆ పిర్యాదులను ఎస్ఎచ్ఓ ద్వారా సేకరించి ఎస్పీ ఆ పిర్యాదుల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పిర్యాదులు వేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కాబట్టి విద్యార్థులు పిర్యాదుల బాక్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్ఐ సూచించారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్ కరపత్రాల పంపిణీ



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 16న జరుగె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోటకదిర, మాన్యం కొండగేటు, ఓ బ్లాయిపల్లి, కోడూరు ఓ బ్లాయిపల్లి తాండలో ఇంటింటికి తిరిగి సమ్మె కరపత్రాలుపంపిణి చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుటకు పునుకున్నదని, రైతులు ఏడాది కాలంగా ఆందోళన చేస్తే దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలకు వివరించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న గ్రామీణ కూలీలకు రోజుకు 600/- కూలి చెల్లించాలని, కొలతల పద్ధతిని రద్దు చేయాలని, పనిచేసిన కార్మికులకు రెగ్యులర్‌గా కూలి డబ్బులు చెల్లించాలని జరుగుతున్న సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, మాన్యంకొండ,ఆటోస్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 2265 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలను పట్టించుకోలేదు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు గత ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజులోనే ముస్లిం మైనార్టీలకు 2265 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షించదగ్గ విషయం మైనారిటీలకు కాంగ్రెస్ గవర్నమెంట్ లోన్యాయం జరుగుతుంది అనే నమ్మకం ఏర్పడింది ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## 16న సమ్మె సమ్మె గొడ పత్రిక విడుదల



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఈనెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన గోడ పత్రికలను శనివారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్,జిల్లా కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోనెల రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎం రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెను కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, కార్మిక చట్టాలు, హక్కులు కాపాడుకోవాలని, మోడీ హటావో దేశ్‌కి బచావో అనే నినాదంతో పెద్దఎత్తున కార్మికులను ప్రజలను రైతులను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఐఎన్టియుసీ జిల్లా అధ్యక్షులు రాముల యాదవ్, టిఎన్టియుసి నాయకులు ధన్వాడ రాములు, ఆనందు భాగ్యమ్మ పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి : కేసు నమోదు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** 9వతేదీనఅంబేద్కర్‌కాలనీలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందని అలంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు అందాగా రెండు గంటల సమయంలో బండారి ప్రసాద్ 38 సంవత్సరాలు ఎస్సీ మాల కులానికి చెందిన అనే యువకుడు ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని తెలిపారు. వీరు ఐదు మంది అన్నదమ్ములు ఉండగా మృతునికి కర్నూలు జిల్లా తుమ్మలూరు గ్రామానికి చెందిన సుగుణమ్మతో పది సంవత్సరాల క్రితం వివాహం అయింది అన్నారు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం కలదు. భార్య భర్తలు ఇద్దరూ గత రెండు సంవత్సరాల నుండి గొడవ పడుతూ ఉండేవారని తెలిపారు. మా తమ్ముడు బండారి ప్రసాద్ మృతి చెందడానికి కారణమైన మా తమ్ముని భార్య సుగుణమ్మ పై అనుమానం ఉన్నదని అన్న చిట్టిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పెబ్బేరు మండలం కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ జాతీయ రహదారి బెంగళూరు ఉందని, ప్రస్తుతం పెబ్బేరు పట్టణ మునిసిపాలిటీలో పిహెచ్‌సి ఆస్పత్రి ఆరు పడకలు ఉందని, దీనిని అప్గ్రేడ్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరారు. పెబ్బేరు మునిసిపాలిటీలో 25 నుంచి 30 వేల జనాభా ఆరోగ్య కేంద్రం నుంచే వైద్య సేవలు అందుకుంటారన్నారు. పెరుగుతున్న జనాభాను జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రిని 30 పడకల ఆస్పత్రిగా నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.

## విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

### - పిడిఎస్‌యు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు హరీష్

**ఐజ మేజర్‌న్యూస్:** నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21389కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశపరిచింది. విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దొఖా నే తప్పులను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉన్నది. విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సినటువంటి పరిస్థితి నుండి వైదొలగారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించినటువంటి 500 కోట్ల రూపాయలు కనీస సౌకర్యాలకు కూడా సరిపోవు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నా , బడ్జెట్లో వాటి ప్రస్తావన చేయలేదు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు గత ప్రభుత్వం నోటిమాటకే సరి పెట్టగా, తాజా ఈ బడ్జెట్‌లో కూడా వారిలాగా మాటలకె సరిపెట్టలా సంకేతాలు పంపిస్తున్నారు.ఈ బడ్జెట్లో విద్యారంగా బలోపేతం కోసం విద్యార్థులు మేధావులు ప్రజాస్వామిక వాదులు విద్యారంగా అభివృద్ధి కోసం ఆశించినంత మేరకు కేటాయింపులు జరగలేదని తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుంది.

## వేరుశనగకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు



**లింగాల,మేజర్‌న్యూస్:** పొలంలోని వేరుశనగ ధాన్యం కుప్పను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టి దగ్ధం చేసిన సంఘటన మండల పరిధిలోని కోమటికుంట గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతు గడ్డం కాశన్న తెలిపిన వివరాల ప్రకారం అప్పు చేసి మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేసినట్లు వెల్లడించారు. కాపుకు కొచ్చిన వేరుశనగ ను పొలంలో కుప్పలు వేసి నిల్వ చెసి విక్రయించడానికి డానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 7 గంటలకు పొలంలో ఉన్న వేరుశనగకు కవర్ కప్పి ఇంటికి వచ్చానని,రాత్రి 9 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వేరుశనగకు, పక్కనే ఉన్న వెరుశనగ పొల్లుకు నిప్పు అంటించడంతో పొలంలో భారీగా మంటలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి కాశన్నను సమాచారం అందించారు. అగ్నికి ఆహుతైన వేరుశనగ సుమారు 30 క్వింటల్ వరకు ఉంటుందని, 2 లక్షల 50 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరాడు. పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పీడీఎఫ్ బియ్యంలో ఫోర్టిఫైడ్(పౌష్టికాహారం) బియ్యం

**నవాబ్ పేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో పీడీఎస్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం చూసి ప్లాస్టిక్ బియ్యం అని సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.సంబందించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లిమగా అవి ఫోర్టిఫైడ్ (పౌష్టికాహారం)బియ్యం అని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు.రేషన్ దుకాణం డీలర్లు ప్రజలకు ఈ విషయం అవగాహన కల్పించకపోవడం వల్ల ఇలా కొన్ని గ్రామాల్లో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు.ప్రతి గ్రామంలో పౌష్టికాహారం బియ్యం గురించి అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు గద్వాల టౌన్ పరిధిలోని 36 వ వార్డ్‌కి చెందిన యస్.కె వీరేష్ తండ్రి నరోసోజి కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష రూపాయలు ఎల్ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

## నల్లమల వాసి శంకర్ బాబుకు ఇండియన్ పవర్ ఐకాన్ పురస్కారం




**లింగాల, మేజర్ న్యూస్:** సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్న నల్లమల ప్రాంతంలోని ఏజెన్సీ గ్రామమైన దాధారంకు చెందిన సామాజికవేత్త, నూకల రాజు మన్నెమ్మ, ఫౌండేషన్ చైర్మన్ డా. నూకల శంకర్ బాబు ఇండియన్ పవర్ ఐకాన్ పురస్కారం అందుకున్నారు. వంద ప్రపంచ రికార్డులను పొందిన సంస్థ ఆర్కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి ఉత్సవాలలో భాగంగా విద్యా, వైద్య సేవ, కళా,నాట్య, సంగీత, సాహిత్య సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన కళా కారులు, సామాజిక కార్యకర్తలు చేసిన సేవలు గుర్తింపుగా ఇండియన్ పవర్ ఐకాన్ పురస్కారం 2024ను శనివారం అందజేశారు. అందులో భాగంగా హైదరాబాద్లోని దేవులపల్లి రామానుజ కళామందిరంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఇండియన్ పవర్ ఐకాన్ పురస్కారాన్ని శంకరబాబుకు హైకోర్టు జడ్జి మధుసూదన్ రావు, ప్రముఖ జ్యోతిష్యులు దైవజ్ఞ శర్మ, ఆర్కె నిర్వాహకులు రంజిత్ అందజేశారు. నూకల రాజమన్నెమ్మ ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ సహాయ సహకారాలు అందజేస్తూ చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసి గౌరవించింది. నల్లమల అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు జాతీయ సంస్థలు శంకర్ బాబు కు అనేక పురస్కారాలు అందజేయడంతో పాటు గౌరవ డాక్టరేట్ కూడా ప్రదానం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం తనకు ఉత్తేజాన్ని ఇవ్వడంతో పాటు బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. శంకరబాబుకు పురస్కారం రావడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు,పలువురు హర్షం వ్యక్తంచేశారు.

## సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో అందుకు గిరిజన సంఘాలు సేవలాల్ మహారాజ్ చిత్రపటంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని గిరిజన సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వాల హయాంలో సేవలాల్ మహారాజ్ కు తగిన గౌరవం దక్కలేదని , నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా సెలవును ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ముందరి తండా మాజీ సర్పంచ్ జయంతి శంకర్, పీజీవీఎస్ స్టేట్ ప్రెసిడెంట్ శివ నాయక్, యూత్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేట్ అరవింద్ నాయక్, డైరెక్టర్ రతన్ నాయక్, కిషన్ నాయక్, తిరుపతి నాయక్, నరేష్ నాయక్, భగవాన్ నాయక్, చరణ్ నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# హార్డ్ వర్క్ ద్వారనే విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకోగలరు

- ఏలాంటి ఇబ్బందులు వచ్చిన లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను వదిలిపెట్టకూడదు
- ధైర్యంగా ముందుకెలుతెనే మహిళలు,యువతులు వేధింపుల నుండి బయటపడగలరు
- ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో - జిల్లా ఎస్పీ రితిరాజ్,ఐపీస్



**గద్వాల మేజర్ న్యూస్:** కష్టపడి పనిచేసే తత్వమే విజయాలకు ప్రధాన మూలం అని, ఏలాంటి ఇబ్బంది వచ్చినా తమ లక్ష్యంగా కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో వదిలిపెట్టకుండ ఆత్మవిశ్వాసం తో ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీస్ విద్యార్థినులకు సూచించారు. జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా ర్థినీలకు చదువులో రాణించేందుకు, ఉన్నత లక్ష్యాలను ఛేదిం చేందుకు అనుసరించాల్సిన విధానంపై మరియు మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై విద్యార్థులతో ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన మూలం అని, ఎట్టి పిస్థితుల్లోనైనా తము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసం తో ముందుకెళ్లాలని అన్నారు. ఒక సారి చేసిన మిస్టేక్ ను మళ్లీ చేయవద్దని, ఇతరులతో తమను తాము ఎప్పుడూ కూడ దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు. ప్రతి కుటుంబానికి మూల స్తంభం మహిళ నే అని, మహిళలు తము చేసే మంచిపని ఎలాంటిది అయిన అవమానంగా భావించకూడదు అని, ఉన్నతంగా ఆలోచించాలని , తమ చుట్టు మంచి ఆలోచనలను నిర్మించుకోవాలని అన్నారు. మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గం అని అన్నారు, విద్యార్థినిలు ప్రజల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని , ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలని , తమ చుట్టూ ఉండే వారిలో మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చినా వారంతా అవ్వరేజ్ స్టూడెంట్స్ యే నన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. విద్యార్థినిలు తమలో ఉన్న లోపాలను కనిపెట్టగలిగితే విజయం సాధించినట్లే నని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగినప్పుడే కుటుంబానికి, సమాజానికి ఏదైనా చేయగలరని అన్నారు. అనంతరం విద్యార్థినిలు బాగా చదివేందుకు, ఉన్నత లక్ష్యాలను చేరేందుకు సలహాలు , ఎస్పీ ఏవిధంగా సక్సెస్ అయ్యారో తెలుపవలసిందిగా కోరగా ఎస్పీ వారికి పలు సూచనలు చేసి విద్యార్థిని దశలో ఎదుర్కొన్న అనుభవాలను, విజయం సాధించేందుకు అనుసరించాల్సిన విధానం ను తెలియజేశారు. విద్యార్థునిలు మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల పై పలు సందేహాలను ఎస్పీ ని అడుగగా వాటిని ఎస్పీ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకి విద్యార్థులు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహిరుద్దిన్, ఉపాధ్యాయులు రాజన%శీ%దం, జానకి రాములు, విజయేశ్వరి, 800 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక గుంత రామలింగేశ్వర స్వామి దేవస్థానం



**ఐజ మేజర్ న్యూస్** : అయోధ్య శ్రీరాముడు సీత లక్ష్మణుడితో కలిసి వనవాసంలో భాగంగా కృష్ణా తుంగభద్రా నది నడిగడ్డ ప్రాంతమైన అయిజలోని కోటగడ్డ పరిసరాలలో నీ అడవులలో నడియాడాడు. వేకువజామున తన పూజ కోసం సీతతో కలిసి గుంత మిట్ట ప్రాంతాలలో రెండు శివ లింగాలను ప్రతిష్టించి పూజ చేశారు. అనంతరం అక్కడ చోళు లు ఆలయాలను నిర్మించారు. ఆలయాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో అదే ప్రాంతంలో నూతన ఆలయాలను దాతలు భక్తుల సహకారంతో నిర్మించారు. ప్రస్తుతం అక్కడ శ్రీశ్రీశ్రీ గణపతి, శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక, శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి, నంది, ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ మంత్రాలయ పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు వారి దివ్య స్వహస్తములతో ఈ కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టడం జరిగింది. ఈ నెల 12వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మంత్రాలయం పీఠాధిపతులు శుభదేంద్ర తీర్పులు చేతులమీదుగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడును. 12 వ తేది సోమవారం ఉదయం గంగపూజ, గోవు పూజ, గణపతి పూజ, పుణ్య వాచనం, కంకణ ధారణ, రుత్విక్ కరణ, యాగశాల ప్రవేశం, షోడశ స్తంభ పూజ, ప్రధాన దేవతారాధన, జపాలు ,అభిషేకాలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం పదోషకాల పూజ ,మృత్య మృత్య గ్రహణం, వాస్తు ఆరాధన, నవగ్రహ ఆరాధన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, దీక్ష హెూమము, జలాధివాసము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ. 13 వ తేదీ మంగళవారం ఉదయం ప్రాంతం కాలపూజ, యంత్ర విగ్రహములకు అభిషేకాలు, చండీ హెూమము, రుద్ర హెూమము, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాదం వితరణ, సాయంత్రం ప్రదోషకాల పూజ, హెూమాలు, దాన్యాదివాసము, సెయ్యదివాసము, పుష్పాదివాసము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ. 14వ తేదీ బుధవారం ప్రాతం కాల పూజ, అభిషేకాలు, గర్తవ్యాసం. ఉదయం 10 గంటల 17 నిమిషాలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్నమందు యంత్ర ప్రతిష్ట, విగ్రహాలు ప్రతిష్ట, బింబిన్యాసం, కలాన్యాసం, కచ్చాగ్ని జ్వాల, బలిదానం, పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వాదం కార్యక్రమాలు నిర్వహించబడును కావున భక్తాదులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని ధన, కనక వస్తు రూపేనా సహాయ సహకారాలు అందించి స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు మూడు రోజులపాటు భక్తాదులకు అన్నా దాన ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది దేవాలయం కమిటీ తెలియపరిచారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903